విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 28,డిసెంబర్ 2023

ఆళ్లగడ్డలో ఉద్రిక్తత

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియను అడ్డుకున్న పోలీసులు
- నిరసన వ్యక్తం చేసిన భూమా అఖిలప్రియ
- ఒక ఆడపిల్లను అడ్డుకోవడానికి వంద మంది పోలీసులా
- పట్టుబట్టి భవిష్యత్తు గ్యారెంటీకి వెళ్లిన భూమా అఖిలప్రియ

భూమా అఖిలప్రియ తో మాట్లాడుతున్న సిఐ హనుమంతు నాయక్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం గ్రామంలో పర్యటించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియను ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు చింతకుంట్ల సమీపంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల దొర్నిపాడు మండలంలో పర్యటిస్తున్నారని, లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని పోలీసులు తెలిపారు. తాను ప్రజలతో కలిసేందుకు వెళ్తున్నానని దానికి మీ అనుమతి తీసుకోవాలనా అని ఆమె ప్రశ్నించారు. తాను వెనక్కు వెళ్లే ప్రసక్తే లేదని భూమా అఖిలప్రియ పోలీసులకు స్పష్టం చేశారు. పోలీసులతో చర్చల అనంతరం ఆమె భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి భాగ్యనగరం వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక ఆడపిల్లను అడ్డుకునేందుకు వంద మంది పోలీసులతో అడ్డుపడుతున్నారని ఆమె ఆరోపించారు. నేను ఏమి తప్పు చేశానని పోలీసులు నాకు అడ్డుపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. వైకాపా వాళ్లు పోలీసులను వాడుకుంటున్నారని ఆమె అన్నారు. ప్రశాంతంగా ప్రజలను కలిసేందుకు వెళ్తుంటే నాకు వస్తున్నా ఆదరణను చూసి వైకాపా వాళ్లు తట్టుకోలేకపోతున్నారని అఖిలప్రియ ఎద్దేవా చేశారు. పోలీసుల బందోబస్తు లేకుండా మీరు తిరగగలరా అని ఆమె ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గ్రామాలకు వెళ్లకుండా ఆపడం తగదన్నారు. తాను అన్నిటికి సిద్ధమై వచ్చానని, కేసులకు భయపడేది లేదని ఆమె స్పష్టం చేశారు. జగన్ ను చూసి మీకు ఓట్లు వేశారు. కానీ మీ ముఖాలు చూసి కాదన్నారు. ఏమన్నా అంటే ఫ్యాక్షనిజం చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, మీరు చేసేది ఫ్యాక్షనిజం కాదని.. రౌడీయిజం, గుండాయిజం అని అఖిలప్రియ ఘాటుగా విమర్శించారు. శాంతి భద్రతల సమస్య ఉంటే పోలీసులు ముందుగానే నోటీసులు అందజేయాలని ఆమె అన్నారు. మీ ఇంట్లో అవినీతి జరుగుతా ఉంటే నీవు ఆపలేక పోయావని భూమా అఖిలప్రియ ఆరోపించారు.

అఖిలప్రియ వాహనాన్ని చుట్టుముట్టిన పోలీసులు

నేషనల్ హైవే బాధిత రైతులు ఆందోళన

విశాలాంధ్ర - నంద్యాల : కల్వకుర్తి - నంద్యాల 167కె జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన భాది త రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం బయటి మార్కెట్ ధరలో సగం కూడా రైతులకు అందడం లేదని, అధికారుల ఏకపక్ష ధోరణి వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని నంద్యాల మండలం పెద్ద కొట్టాల మాజీ సర్పంచ్ పి. జయపాపిరెడ్డి, భాధిత రైతులు మహేష్ నాయుడు, శ్రీరాములు, గడ్డం మోహన్ కృష్ణ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు వందలాది మంది బాధిత రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రమేయం లేకుం డా జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు తీసుకుం టున్నారని వారు ఆరోపించారు. కనీసం గ్రామ సభలు పెట్టి భాదిత రైతులతో మాట్లాడే తీరిక, ఓపిక రెవిన్యూ, జాతీయ రహదారి అధికారులకు లేదని, వారే మా పొలం ధర నిర్ణయించి బ్యాంకులో డబ్బులు జమ చేస్తాం తీసుకొండని రైతులకు నోటీసులు ఇవ్వడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరం పొలం బయటి మార్కెట్ లో రెండు నుంచి మూడు కోట్ల రూపాయల విలువ ఉందని, ప్రభుత్వం మా త్రం మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు మూడు నుండి ఆరు లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నామని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని రైతులు నిలదీసారు. రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా ఎంపి, ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం భాదిస్తుం దన్నారు. మాకు సరైన నష్ట పరిహారం చెల్లించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని రైతులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.

రాయలసీమకు ద్రోహం చేసిన జగన్

విశాలాంధ్ర - నంద్యాల : తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిచేయడం జగన్ నైజమని మాజీ మంత్రి, టీడీపీ నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ సీఎం జగన్ చెప్పేదొకటి, చేసేదొకటని రాష్ట్ర ప్రజలకు అడుగడుగునా మోసాలు చేశాడని విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలముందు పరదాలు కట్టుకుని తిరిగే పరిస్థితి వచ్చిందని, ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన నేరస్థుల్ని కాపాడుతూ తల్లి, చెల్లిని సైతం తరిమేసి ద్రోహం చేశాడన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ఊసే లేదని, అన్నమయ్యడ్యాం బాధితుల్ని నట్టేటముంచాడని, కృష్ణ, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడని ఆరోపించారు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని, ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని మోసం చేశాడని, మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టి నాసిరకం మద్యం పోసి మహిళల మాంగల్యాలు తెంచుతూ ప్రతి వర్గాన్ని ప్రతి మనిషిని నమ్మించి మోసంచేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లా ఇలియస్ పాల్గొన్నారు.

గ్రామస్తులకు ఇబ్బంది కలిగిన హైవే రోడ్డు పనులు... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - నందికొట్కూరు : హైవే ఫోర్ లైన్ రోడ్డు పనులతో మా గ్రామానికి చాలా ఇబ్బంది కలగడం జరుగుతుందని కోళ్ల బాపురం గ్రామానికి చెందిన ప్రజలు బుధవారం గ్రామంలో తిరిగే భారీ వాహనాలను అడ్డుకోవడం జరిగింది. అనంతరం బ్రాహ్మణ కొట్టుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జంగా వెంకటేశ్వర్లు విలేకరులకు తెలియజేస్తూ మా గ్రామ పొలిమేర నందు మద్దమ్మ భర్త శంకర్ లకు ప్రభుత్వం వారు ఆమె జీవనాధారం వ్యవసాయం చేసుకుని బ్రతకడం కోసం డి పట్టా మంజూరు చేశారు. అయితే ప్రస్తుతం కర్నూల్ నుంచి విజయవాడకు ఫోర్ లైన్ హైవే పనులు జరుగుతున్నాయి, ఈమె పొలం నుంచి ప్రతిరోజు పది టైర్లు కలిగిన పెద్ద వాహనాలలో 20 నుంచి 30 టన్నులు గ్రావెల్ మట్టి వేసుకొని మా గ్రామం మీదుగా ప్రతిరోజు కనీసం 20 వాహనాలు వందసార్లు మా గ్రామానికి వేసిన రోడ్డుపై వెళ్లడం జరుగుతుందన్నారు. దీంతో మా గ్రామ రహదారి పూర్తిగా డ్యామేజ్ అయ్యి మా గ్రామానికి నిత్యం తిరిగే గ్రామస్తులకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. మా గ్రామ రహదారి మరింత దెబ్బతినకముందే తిరిగే టిప్పర్లు, భారీ వాహనాలను పూర్తిగా బంద్ చేయించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదును పూర్తిగా విచారణ జరిపి మా గ్రామానికి న్యాయం చేయాలని కోరారు.

వేతనాలు పెంచకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

విశాలాంధ్ర - నందికొట్కూరు : అంగన్వాడి కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు సమ్మె కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని తక్షణమే కనీస వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని చర్చలు చేయకుండా బెదిరింపులకు పాల్పడితే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి,రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు లు హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరు పట్టణం లోనిపటేల్ సెంటర్ నందు కేజీ రోడ్ పై రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాలూకా నాయకులు వెంకటేష్ , అంగన్వాడీ యూనియన్ నాయకులు పుణ్యవతి, కమలమ్మ,సువర్ణ, కాత్యాయనీ నాగేశ్వరామ్మ,సుబ్బమ్మ భాగ్యమ్మ కార్మికులు పాల్గొన్నారు.

జగన్ కు ఓటేసి మళ్ళీ మోసపోకండి

విశాలాంధ్ర - వెలుగోడు : జగన్ ఒక్క అవకాశం అంటే ఇచ్చి, తీరని బాధలు అనుభవిస్తున్నాము. మళ్ళీ జగన్ కు ఓటేసి మోసపోకండి అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.వెలుగోడు పట్టణంలో ని ద్వారకా నగర్ లో బుధవారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కు గ్యారంటీ పథకం కార్యక్రమం నిర్వహించి, మాజీ ఎమ్మెల్యే ప్రజలకు 6 పథకాలను వివరించారు. యువగళం పథకాన్ని వివరిస్తూ యువతకు 5 ఏళ్ళ లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ,ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు భృతి ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మండల అధ్యక్షుడు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లా ఖాన్, ఐటీడిపి జనరల్ సెక్రెటరీ హుస్సేన్ సాహెబ్, పాల శంకర రెడ్డి, కరిముల్లా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి ఇల్లు ముట్టడి

విశాలాంధ్ర-డోన్ : ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇల్లు ముట్టడించినట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కోకన్వీనర్ జులేఖ,ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి జి.అబ్బాస్ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి మంత్రి ఇంటి వరకు ర్యాలీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డోన్ కార్యదర్శి ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో మంత్రి ఇల్లు ముట్టడించారు. అనంతరం మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్న చూపు చూడడం దారుణమని ఈ ప్రభుత్వానికి సరైన టైంలో గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రత్యామ్నాయ మార్గాలు చేస్తామని చేసే బెదిరింపు ప్రకటనలకు భయపడేది లేదని వారు హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులకి అంగన్వాడీలు భయపడరని సమ్మె ఇంకా ఉధృతం అవుతుందని అన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు పోరాడుతామని కనీస వేతనం పెంచకుండా సమ్మె విరమించడం అనడం సిగ్గుచేటని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎన్ కె రామమోహన్, సెక్టార్ లీడర్స్ సుగుణ, స్వర్ణ, మంగమ్మ ,సరస్వతి, జయలక్ష్మి, నీరజ, నాగేంద్రమ్మ, శ్రీదేవి అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగాశక్తిపీఠంగా విరజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలో 215.04 కోట్ల వ్యయంతో తలపెట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన పూజలను ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ, ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, ధర్మకర్తల మండల సభ్యులు ఈవో డి .పెద్దిరాజు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు .75 కోట్లతో నూతన క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, 52 కోట్లతో 200 యాత్రికుల వసతి సముదాయ నిర్మాణం, 35 కోట్ల వ్యయంతో సాలు మండపాల నిర్మాణం, 23.40 కోట్ల వ్యయంతో శివసేవకుల వసతి గృహ నిర్మాణం,ఏడు కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, 5.85 కోట్ల వ్యయంతో దేవస్థాన ఉద్యోగుల నివాస సముదాయానికి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ మరియు సబ్‌స్టేషన్ నిర్మాణం,5.50 కోట్ల వ్యయంతో హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుండి డంపింగ్ కి వార్డు వరకు కాంక్రీట్ రోడ్డు నిర్మాణం,2.60 కోట్ల వ్యయంతో వాటర్ స్టోరేజ్ రిజర్వాయర్ నిర్మాణం ,హటకేశ్వరం వద్ద రెండు కోట్ల వ్యయంతో స్టోరేజ్ రిజర్వాయర్ నిర్మాణం ,1. 98 కోట్ల వ్యయంతో కళ్యాణ మండప నిర్మాణం, దోర్నాల్లో 1.26 కోట్ల వ్యయంతో దోర్నాల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ,0.99 కోట్ల వ్యయంతో అమ్మవారి ఆలయంలో ఉత్తరసాలమండపాల పునర్నిర్మాణం, 0.88 కోట్ల వ్యయంతో పంచ మఠాల కంచ నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చక వేద పండితులు సంకల్పం పట్టించారు. ఈకార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పట్టించారు ఈ విశేష కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు ఆలయ ఉన్నతాధికారులు ఆలయ అర్చక వేద పండితులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకై కదం తొక్కిన అంగన్వాడీలు

--- అంగన్వాడీల వేతనాలు పెంచాలని ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా---

రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గత 16 రోజులుగా తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడిలు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. దీంతో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ తాహసిల్దార్ కార్యాలయం దగ్గర సమ్మె శిబిరం నుండి అంగన్వాడీలు నినాదాలు చేస్తూ ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటి వరకు చేరుకోవడం జరిగింది. గంటసేపు ఎమ్మెల్యే ఇంటిదగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, సిఐటియు పట్టణ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు చంద్రకళ, సీతా మహాలక్ష్మి, వసుంధర దేవి లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో తెలంగాణ కన్నా ?1000 ఎక్కువ జీతం ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చెప్పిన వాగ్దానం అమలు చేయమని అడిగితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. వేతనాలు పెంచమని రాష్ట్ర మంత్రులు మొండిగా చెప్తున్నారన్నారు. అక్క చెల్లెమ్మలు 16 రోజులుగా సమ్మెలో ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కి అక్క చెల్లెమ్మల సమస్యలు పట్టవా అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి వేతనాలు పెంచే విధంగా, ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని ఎమ్మెల్సీ గారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ, రాజ్యలక్ష్మి , వసంత తదితరులు పాల్గొన్నారు.

మాజీ కమ్యూనిస్టు నేత కలచట్ల వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొన్న సీపీఐ నేతలు

విశాలాంధ్ర - ప్యాపిలి : నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం కలచాట్ల గ్రామంలో బుధవారం మాజీ కమ్యూనిస్ట్ నాయకుడు వెంకటేష్ అంతిమయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు, మాజీ జిల్లా కార్యదర్శిసీనియర్ నాయకుడు పాముల భీమలింగప్ప ,నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.నబిరసూల్, నంద్యాల జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు వి. సుంకయ్య, కలచాట్ల రాధ కృష్ణ ,అనంతపురం జిల్లా కు చెందిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు వై రామాంజనేయులు, అనంతపురం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. బి. రమణయ్య, తుగ్గలి మండలం సిపిఐ కార్యదర్శి సుల్తాన్, సీనియర్ నాయకుడు,. బొజ్జులు, సంజీవులు, జిల్లా సమితి సభ్యులు రోళ్లపాడు వెంకటేష్ ప్యాపిలి మండలం సిపిఐ కార్యదర్శి. పి. వెంకటేష్ , ఎఐటియుసి జిల్లా నాయకుడు ఎస్. లక్ష్మి నారాయణ, ఎర్ర గుడి రాముడు, కలచట్ల రంగన్న నంద్యాల మాజీ సిపిఐ నాయకులు సోమశేఖర్, బాలఓబయ్య గార్లు అంతిమయాత్ర లో పాల్గొని మృతుడు వెంకటేష్ భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి పో స్వామి పెత్తందారు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కలచట్ల వెంకటేష్ పాత్ర గణనీయమని, డోన్, పత్తికొండ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ప్రముఖ పాత్ర ఉందని వారు గుర్తు చేసుకున్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన తమ్ముడు పెద్దిరాజును అమరుడయ్యారని వారు గుర్తు చేసుకున్నారు.భూమి లేని వారికి భూమి కోసం ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం కోసం పోరాటం చేసి అనేక గ్రామాల్లో భూస్వామి ల దగ్గర ఉన్న భూములను పేదలకు పరచడంలో వెంకటేష్ ది ప్రముఖ పాత్ర అని వారు కొనియాడారు. ఆయన మరణం పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

టీడీపీ నాయకులను నమ్మొద్దు .... ఎమ్మెల్యే కాటసాని

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కోట్లాది రూపాయలను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి బాటలో పరుగు పెట్టిస్తున్నామని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బెలుం గ్రామ సమీపంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, నందిపాడు గ్రామంలో విలేజ్ క్లినిక్ భవనాన్ని, ఆర్ బి కే ను జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి వైసీపీ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి అన్నారు. గ్రామాలలోప్రభుత్వ భవనాల నిర్మాణంతోపాటు,వీధిలైట్లు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, తదితర మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చుతో అభివృద్ధి చేస్తున్న టిడిపి నాయకులకు కనపడకపోవడం శోచనీయమన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన అభివృద్ధి పనులు స్పష్టంగా కనపడుతున్న పదేపదే టిడిపి నాయకులు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించడం వారికే చెల్లిందన్నారు. నందిపాడు గ్రామంలో ఒక కోటి 29 లక్షల రూపాయలతో ఆర్.బి.కె, గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. బెలుం గ్రామ ప్రజల సౌకర్యార్థం బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 25 లక్షల రూపాయలతో చేపట్టనున్నట్లు తెలిపారు.అభివృద్ధి సంక్షేమానికి పాటుపడిన వైకాపా పార్టీకి ఓటు వేసి గెలిపించి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా దీవించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, జిల్లా ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి,ఈశ్వరయ్య, గోపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని ఢీకొన్న మోటార్ సైకిల్ ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని నాగిరెడ్డి పల్లె మెట్ట వద్ద వ్యక్తిని మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బుధవారం బి.నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు నంద్యాల నుంచి బస్సులో వచ్చి మెట్ట దగ్గర దిగి ఇంటికి వెళ్తుండగా శ్రీరంగాపురం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్, అను ఇరువురు మోటార్ సైకిల్ పై వస్తూ మెట్ట దగ్గర ఉన్న మలుపు దగ్గర మోటార్ సైకిల్ అదుపుతప్పి వెంకటేశ్వర్లు ఢీకొని వారు కూడా మోటార్ సైకిల్ నుంచి పడి కింద పద్దారన్నారు.దీంతో ముగ్గరికి తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. వీరిని రుద్రవరం 108 వాహనం ద్వారా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తరలించి ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విస్మరించారని విమర్శించారు. అంగన్వాడీల సమ్మె 17 రోజులుకా వస్తున్న వీరు కోరికలు గొంతమ్మ కోరికలు అంటూ విస్మరించడం న్యాయం కాదన్నారు. అంగన్వాడి మహిళలు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే మహిళలను చూడకుండా వారిపై లాటి చార్జ్ చేయడం ఖండించినట్లు తెలిపారు. అలాగే సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడం, నెలకి 26 000, తదితర డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె నోటీసు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో కాంట్రాక్టు ఉద్యోగులు, సమగ్రశిక్షా ప్రాజెక్టులో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు బుధవారం ఎంఈవో నయామతుల్లాకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చేయాలన్నారు. తమ న్యాయ పరమైన డిమాండ్లకు ఎస్టియూ, పీఆర్టీయూ, యూటీఎఫ్ సంఘాల ఉపాధ్యాయుల మద్దతుతో సమ్మె చేస్తున్నామని వివరించారు.

ఆటో ప్రమాద ఘటన దురదృష్టకరం

---మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి---

విశాలాంధ్ర - బనగానపల్లె: నంద్యాల పట్టణం నూనెపల్లె బ్రిడ్జి వద్ద జరిగిన ఆటో ప్రమాదం దురదృష్టకరమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లెకు చెందిన ఎగ్బాల్, ఆటో యజమాని బోయ భాస్కర్ మృతి చెందడం బాధాకరమన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇరువురి ఇంటికి వెళ్లి కుటుంబకులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, వార్డ్ మెంబర్ అత్తర్ కలాం,హర్షిత్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి 2.52 లక్షలు విరాళం

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్. కొత్తూరులో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 2,52,000/- భక్తులు విరాళంగా సమర్పించడం జరిగిందని ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు. దేవస్థానం నందు భక్తుల సహకారంతో నిర్మిస్తున్న మహా ప్రాకారమునకు విశాఖపట్నంకి చెందిన కొమ్మనాపల్లి సత్యనారాయణ నాగలక్ష్మమ్మ కుమారుడు కృష్ణ చైతన్య, కోడలు లక్ష్మీ సుమిత్ర కుటుంబ సభ్యులు 2,52,000/- విరాళంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామికి, ఆలయ సిబ్బందికి అందజేశారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని ప్రమీల రెడ్డి పదివేల116 లు నిత్య అన్నదానమునకు విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదలతో అభిషేకములు అర్చనలు విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు,సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

200 రోజులు పూర్తి చేసుకున్న గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించి నేటికి 200 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందని, స్థానిక 35వ వార్డ్ సలీంనగర్ లో గడప గడప కార్యక్రమంలో వైకాపా శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజల ఆప్యాయత, అనురాగాల మధ్య ప్రతి గడప తిరుగుతూ ప్రజలకున్న సమస్యలకు పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తూ ముందుకు సాగారు ఎమ్మెల్యే శిల్పా. అదేవిధంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు వారి ఆనందాన్ని పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని శిల్ప పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం జగన్మోహన్ రెడ్డికి నంద్యాల నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 28,డిసెంబర్ 2023

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

29న మహా ప్రదర్శన

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 16 రోజులైనా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఈ సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు ఏఐటీయూసీ కార్యాలయంలో సిఐటియు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అంజిబాబు ,జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్ మునెప్ప ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రామాంజనేయులు ,సిఐటియు నగర కార్యదర్శి విజయ్ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ ఈనెల 29న కర్నూల్ కలెక్టరేట్ నుండి ధర్నా చౌక్ దగ్గరికి వారికి మద్దతుగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు ప్రదర్శన చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నాలుగుసార్లు చర్చలకు పిలిచి అంగన్వాడి జీతాలు వచ్చే3 నెలల తరువాత పెంచుతామని కాలయాపన చేస్తూ అంగన్వాడి జీవితాలతో చెలగాటమాడుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడి సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే 2024లో ఓటమి తప్పదని వారు విమర్శించారు. కనీస వేతనము 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రావిటీలు అమలు చేయాలని, రిటర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తున్న అనేక రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు, రైతు సంఘాలు వైసిపి పార్టీ తప్ప అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడం జరిగింది. జీతాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల కలుపుకొని ఈ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తు ఉద్యమలకు సిద్ధమవుతాం అని ఈ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

విశాలాంధ్ర - ఆస్పరి : రాబోవు రోజుల్లో దేశ సమైక్యత, సమగ్రత, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ శ్రేణులు సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోనే నగురూరు, బిల్లేకల్లు, పుప్పాలదొడ్డి, కైరుప్పల, ముత్తుకూరు గ్రామాల్లో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. 99 సంవత్సరాల సిపిఐ పోరాట చరిత్రలో స్వాతంత్రం కోసం, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, వెట్టి చాకిరి విముక్తి, భూమి కోసం, భుక్తి కోసం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం, దేశ సమైక్యత, సమగ్ర అభివృద్ధి కోసం విరోచిత పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐకే ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పరిపాలన కొనసాగిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు త్రాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, ఖరీఫ్ సీజన్లో పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకి 40 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సహాయ కార్యదర్శులు కృష్ణమూర్తి, రాజశేఖర్, ఏపీ రైతు సంఘం కార్యదర్శి రంగన్న, సిపిఐ మండల నాయకులు శివన్న, హనుమంతు, మాజీ సర్పంచ్ శరవన్న, వీరేష్, శ్రీనివాసులు, గోపాలు, గిడ్డయ్య, రఘులయ్య, రంగన్న, ఆంజనేయ, రామాంజనేయ, రామచంద్ర, మల్లన్న, చంద్ర, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి రామేష్, లక్ష్మన్న, రంగప్ప, వీరేషు, రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీను, రేవెన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్

విశాలాంధ్ర- ఆదోని : మా చిన్ననాటి నుండి విశాలాంధ్ర పేపరు చదువుతున్నామని మున్సిపల్ చైర్పర్సన్ శాంత అన్నారు. బుధవారం స్థానిక కౌన్సిల్ సమావేశ భవనంలో విశాలాంధ్ర-2024 నూతన క్యాలెండర్ను మున్సిపల్ చైర్పర్సన్తో పాటు మున్సిపల్ కమీషనర్ రఘునాథ్రెడ్డి, వైస్ చైర్మన్లు నరసింహులు, మహ్మద్గౌస్, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, మున్సిపల్ ఇంజనీర్ రాధాకృష్ణ,కౌన్సిలర్లు రఘునాథ్రెడ్డి, సందీప్రెడ్డి, ఫయాజ్అహ్మద్, బాలాజీ, ఉస్మాన్బాష, చిన్న, అశోక్, మహిళ కౌన్సిలర్లు సునీత, శాంతి, సయ్యదాన్బీ, వరలక్ష్మి తదితరులు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా చైర్పర్సన్, కమీషనర్ మాట్లాడుతూ ఎంతో విలువలతో కూడిన జర్నలిజాన్ని చేసిన సి.రాఘవాచారి లాంటి ఎడిటర్లు పని చేసి పత్రిక విశాలాంధ్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈలు రాజునాయక్, చలపతి, ఏఈలు రాజశేఖర్రెడ్డి, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన పేద విద్యార్థి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కౌతాళం మండలం తోవి గ్రామానికి చెందిన క్రీడాకారుడు నిరుపేద వాల్మీకి యువకుడు బావిగట్టు వీరేష్కు ఉపాధ్యాయ,ఉద్యోగులు నరసయ్,లక్ష్మీకాంత్, సత్యనారాయణ,రమేష్ నాయుడు,ఆనంద్,మారయ్య, సుధాకర్,భీమరాజు తదితరులు బుధవారం ఆర్థిక సాయం అందజేసి అభినం దించారు.అనంతరం ఉద్యోగ,ఉపాధ్యాయులు మీడియాతో మాట్లాడుతూ బావిగట్టు వీరేష్ ప్రస్తుతం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలియజేశారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిసిన తక్షణమే చేయి చేయి తోడేసి కొంత మొత్తాన్ని పోగు చేసి విద్యార్థికి అందజేసినట్లు చెప్పుకొచ్చారు.ఈనెల 28 నుంచి జనవరి 8 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరుగు వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి క్రీడలకు వెళ్లి రావడానికి ఖర్చులకు ఆర్థిక సాయం విద్యార్థికి అంద చేయడం జరిగిందన్నారు. పేదరికం ప్రతిభ చాటెందుకు అడ్డు కాకూడదని లక్ష్యాలను ఛేదించేందుకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో పోరాటాలు చేయల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైనా ప్రతిభ చాటే క్రీడాకారులు, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అటువంటి ప్రతిభవంతుల విషయాన్ని మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తగిన ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు.

వలసల నివారణకై ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్న నేపథ్యంలో వలసల నివారణకు ఉపాధి పనులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులను విడుదల చేయాలని, తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సి.కృష్ణ,ఏపీ రైతుసంఘం మండల కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వర్లు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించి 200 రోజులు పని దినాలు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. గత ఏడు వారాలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు ఉపాధి కూలీలకు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు సి.బజారి,నాయకులు రంగస్వామి,మహమ్మద్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ సీపీఐ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పేద,బడుగు,బలహీన, కార్మిక,కర్షక,శ్రామికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేసి సాధించుకుంటున్న సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజుపిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని దొడ్డనకేరి గ్రామంలో శాఖ కార్యదర్శి ఉరుకుంద, కొత్తూరు గ్రామంలో శాఖ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగన్న సీపీఐ జండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఎర్రజెండాలు,తోరణాలతో రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు నాగరాజు,మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, మునిస్వామి,పకీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయని,తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడామైనాలు అలవాటు చేయాలని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రామాంజనేయులు తెలిపారు. బుధవారం స్థానిక ఏలుకురు బంగళా నారాయణ పాఠశాల అవరణలో ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి.క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను అతిథిగా హాజరైన రామాంజనేయులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలు మానసికంగా,శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు చదువులో చురుకుగా ఉంటారాన్నరు.కార్యక్రమంలో ఆర్ ఐ లు అన్వర్ భాష,దుర్గాలక్ష్మి, కొండల రావు,భాగ్య లక్ష్మి, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

60 లక్షలతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నేత వై.ప్రదీప్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతున్న సమయంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కావాలని కోరగా తప్పకుండా చేయిస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు బుధవారం రూ,60లక్షలతో రాఘవేంద్రనగర్ లో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్లు వేయించడం జరుగుతుందని తప్పకుండా అందరూ గుర్తు పెట్టుకోవాలని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కాలనీ వాసులకు వివరించారు.

నీటి కోసం....ప్రజల ఇక్కట్లు

- ▶ద్విచక్ర వాహనాలపై నీరు తెచ్చుకున్న వైనం
- ▶దశాబ్దాలు గడిచిన అందని మంచినీరు
- ▶పట్టించుకోని పాలకులు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - కల్లూరు: మంచినీటి కోసం కిలోమీటర్లు వెళ్లి నీటిని తెచ్చుకుంటు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని నాగలాపురం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నాగలాపురం గ్రామానికి దశాబ్దాలుగా మంచినీరు దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడంలేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగలాపురం గ్రామానికి అందించే బోరు బావి నీరు ఉప్పుమయంగా ఉండడంతో వాడుకునేందుకు కూడా పనికిరాకుండా పోతున్నాయని ఉప్పు నీటిని స్నానం చేస్తే ఉన్న జుట్టు సైతం ఊడిపోయి రోగాలు బారిన పడుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. మంచినీటి కోసం చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి వ్యవసాయ బోర్లు వాటర్ ట్యాంకు దగ్గర వాహనాల్లో వెళ్లి నీటిని తెచ్చుకొని అవసరాలు తీర్చుకునే పరిస్థితిలో దాపురించాయని మంచినీరు అందించాలని గత కొన్ని ఏళ్లు గా ప్రజాప్రతినిధులకు ,అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.నీటి అవసరాలు రోజురోజుకి తీవ్రమై ప్రజలు నీటి కోసం యుద్ధం చేసే పరిస్థితులు దాపరిచాయని నీరు దొరకాలంటే కిలోమీటర్ల మేర వెళ్లక తప్పడం లేదని నీటిని తెచ్చుకునేందుకు పనులు వదులుకొని వెళ్లాల్సి వస్తుందని శుక్రవారం, మంగళవారం రోజుల్లో నీటి కష్టాలు తీవ్రమై గ్రామానికి వచ్చిన భక్తుల సైతం కష్టాల పాలవుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ధనికులు శుద్ధ జలాలను కొనుగోలు చేసుకుని వాడుకుంటుంటే పేదవాడు గత్యంతరం లేక ఇతర గ్రామాలకు వెళ్లి రోజుకు సరిపడిన నీటిని వాహనాలపై తెచ్చుకుని జీవనం సాగించే పరిస్థితులు ఏర్పడ్డాయి. నీటి అవసరాలను అదునుగా చేసుకున్న కొంతమంది శుద్ధ జల వ్యాపారులు ప్రత్యేక వాహనాలతో నీరు తెచ్చి ఇష్టానుసారంగా రేట్లు పెంచి విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నారని, గ్రామంలో సుంకులమ్మ దేవాలయం ప్రసిద్ధి గాంచడంతో భక్తులు వారంలో నిత్యం అమ్మవారిని పూజించుకునేందుకు బారులు తీర్చుతున్నారని, మంచినీటి కొరత తీవ్రమై నీటి కోసం అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. పెంచికలపాడు, మార్కాపురం, పర్ల, గోకులపాడు తదితర గ్రామాలలోని వ్యవసాయ బోరు బావుల దగ్గర నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వైయస్ జగన్ ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని అంగన్వాడి యూనియన్ లు భావించిన తర్వాత సమ్మెను ఉధృతంసమ్మెను ఉధృతం చేసేందుకు సిద్ధమయ్యాయి. అంగన్వాడి జాయింట్ యాక్షన్ కమిటీ బుధవారం ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి పిలుపు ఇచ్చింది. అందులో భాగంగా అంగన్వాడీలు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఇంటిని ముట్టడించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు.తమ కోర్కెలు పరిష్కరించకపోతే ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడతామని అంగన్వాడీలు హెచ్చరించారు. ఎమ్మెల్యే ఇంటి ఆవరణ అంతా నినాదలతో మారు మోగింది. అంగన్వాడి ఆవేశం కట్టలు తెంచు కుంది.ఎమ్మెల్యే ఇంటి బయటకు వచ్చి అంగన్వాడీలను శాంతింప చేయడానికి ప్రయత్నించగా అంగన్వాడీ టీచర్లు వేసిన ప్రశ్నలకు ఎమ్మెల్యే జవాబు ఇవ్వలేక పోయారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తను గత నెల క్రితమే అంగన్వాడీల సమస్యల గురించి వారి ఇక్కట్ల గురించి తెలుసుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అందడం లేదని తెలిసి చాలా చాలా బాధకు గురయ్యానని తెలిపారు.ప్రభుత్వానికి కూడా నివేదిక పంపానని చెప్పారు. కరోనా వల్ల ప్రభుత్వ ఖజానా ఆదాయం పడిపోయిందని సానుకూలంగా అంగన్వాడీ సోదరీమణులు ఆలోచించా లని ఎమ్మెల్యే చెప్ప గా అంగన్వాడీలు తీవ్రంగా ప్రతిస్పందించారు. బైజుస్ ట్యాబులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న జగన్ గెస్ట్ హౌస్ కోసం 450 కోట్లు ఖర్చు చేసిన జగన్, అంగన్వాడీలకు జీతాలు పెంచడానికి డబ్బులేవనడం సిగ్గు చేటని అంగన్వాడీలు ఎమ్మెల్యేని ప్రశ్నించారు. ముఖ్యమంత్రితో మాట్లాడి సానుకూలమైన పురోగతి వచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ మొన్న జరిగిన చర్చలలో వైయస్సార్ మంత్రులు అంగన్వాడీలు ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలని ప్రయత్నిస్తు న్నారని చెప్పారు.ప్రభుత్వం చేస్తున్న ఆగడాలని అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే మంత్రులను, ఎమ్మెల్యేలను రోడ్లమీద తిరగనియ్యమని హెచ్చరించారు.సిఐటియు నగర నాయకులు కే సుధాకరప్ప, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

సమ్మెకు డప్పుల కళాకారుల సంఘం మద్దతు

16వ రోజు కొనసాగిస్తున్న అంగన్వాడీల సమ్మె శిబిరానికి డప్పు కళాకారుల సంఘం కళాకారులు డప్పులతో దరువులు మోగించి అంగన్వాడీలకు ఉత్సాహపరిచారు.డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ తమ కెవిపిఎస్ అనుబంధ సంఘాలు అన్ని అంగన్వాడీల పోరాటంలో భాగస్వామ్యం పంచుకుంటాయని మద్దతు తెలిపారు. ఎల్ఐసి నాయకులు సునియకుమార్,పోస్టల్ నాయకులు శమంతకమణి రెడ్డి బిఎస్ఎన్ఎల్ గౌరవాధ్యక్షులు భాస్కర్ రెడ్డిలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం వెంటనే విరమింపజేసి న్యాయమైన కోర్కె లు తీర్చాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ బడ్జెట్ను ప్రవేశపెట్టిన అధికారులు

విశాలాంధ్ర - ఆదోని : 2024-25వ ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ను రూ.61.44కోట్లతో ప్రవేశపెట్టారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్పర్సన్ శాంత అధ్యతక్షన 2024-25 బడ్జెట్ అంచనాతో పాటు 21అంశాలతో కూడిన టేబుల్ అజెండాపై కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో అకౌంట్ ఆఫీసర్ సాయిలక్ష్మీ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. 2023-24వ సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25వ సంవత్సరం బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టారు. 2024-25వ సంవత్సరానికి గాను పురపాలక సంఘం ఆదాయం (ప్రాపర్టీట్యాక్స్, షాపు రూముల బాడుగలు, వాటర్ ట్యాక్స్, ప్లాన్ అప్రూవల్, బర్త్ అండ్ డెత్ తదితర వసూళ్ల ద్వారా రూ.35.10కోట్లు ఆదాయం, ఫిఫ్టీన్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ కమీషన్లలో ప్రభుత్వం ద్వారా రూ.7.60కోట్లు కాగా 2023-24వ ఆర్థిక సంవత్సరం మిగులు బడ్జెట్ రూ.28.34కోట్లతో అంచనా వేయగా ఖర్చులు పోను 2024-25వ సంవత్సరానికి గాను రూ.18.73కోట్లు మిగులు బడ్జెట్తో రూ.61.44కోట్ల వరకు ఆదాయం వుంటుందని అంచనా వేయడం జరిగింది. సాధారణ ఖర్చులు, ఔట్ సోర్సింగ్ వర్కర్ల జీతాలు, కార్యాలయ పరిపాలన ఖర్చులు రూ.25.80కోట్లు కాగా, రోడ్లు, డ్రేనేజీలు, కాంపౌండ్ వాల్స్, శానిటేషన్, ప్రభుత్వ పథకాలు తదితర ఖర్చులురూ.24.17కోట్లు, 2024-25 సంవత్సరానికి రూ.11.46 కోట్ల మిగులు బడ్జెట్ వుంటుందని అంచనా వేశారు. 2024-25వ ఆర్థిక సంవత్సరం ఆదాయం రూ.61.44కోట్లు అంచనా వేశారు. బడ్జెట్లో కేటాయించి నిధులను పురాతనమైన బావులను గుర్తించి అభివృద్ధి చేయాలని, పట్టణంలో చెత్త సేకరణ ఆటోలు తిరిగేలా చూడాలని 6వవార్డు కౌన్సిలర్ రఘునాథ్రెడ్డి కోరారు. వెంకన్న బావిలో చిన్నారులు ఈత ఆడుతున్నారని ప్రమాదాలు జరగకుండ వాచ్మెన్ను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ సయ్యదాన్బీ కోరారు. 1వ వార్డులో సమస్యలను పట్టించుకోవడం లేదని,కౌన్సిల్లో ఎన్నిసార్లు సమస్యలను లేవనెత్తిన అధికారులు పట్టించుకోవడం లేదని టీడీపీ కౌన్సిలర్ పార్వతీ అధికారులను ప్రశ్నించారు. ఖానిమొహల్లాలో నీటి ట్యాంక్ వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని 8వ వార్డు కౌన్సిలర్ ఉస్మాన్భాష కోరారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అసనత్వం వీడాలని చైర్పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టేబుల్ అజెండాలో పెట్టిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ్రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, మున్సిపల్ ఇంజనీర్ రాధాకృష్ణ, డీఈలు చలపతి, రాజునాయక్, ఏఈలు రాజశేఖర్రెడ్డి, కృపాకర్, శానీటరీ ఇన్స్పెక్టర్ హరినాథ్, ఈ-1 చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: అంగన్వాడీ ఎదురుకుంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.లక్ష్మిరెడ్డి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ గౌరవ అధ్యక్షులు టి.వీరేష్ డిమాండ్ చేశారు. బుధవారం 16వ రోజు సమ్మెలో భాగంగా శిబిరం నుండి ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ ఇంటి వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేసేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన కుమారుడు వై.జయ మనోజ్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ఈ వినితి పత్రాన్ని ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రికి చేరవేస్తామని తెలిపారు. అనంతరం అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టి 16 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ.విజయ్, సిఐటియు నాయకులు తిప్పన్న, పీ.ఎస్. గోపాల్ నాయకులు గౌసియా బి, జానకి, శారద ఈరమ్మ ప్రభావతి శారద గీత శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

----హెచ్.తిమ్మన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ----

విశాలాంధ్ర - కర్నూలు : 2024 జనవరి 12, 13 తేదీ లలో కర్నూలులో జరుగనున్న ఎస్టీయూ వజ్రోత్సవాలను జిల్లా వ్యాప్తముగా ఉపాధ్యాయులు భారీఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, టి. కె.జనార్దన్ లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సలాం ఖాన్ ఎస్టీయూ భవన్ లో వజ్రోతావాల గోడ పత్రిక ను విడుదల చేశారు.జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 1946 జూన్ 9న ఆవిర్భవించిం దని,75:వసంతాలు పూర్తి అయిన సందర్భంగా డైమాండ్ జూబిలీ సెలబ్రేషన్స్, వజ్రోత్సవాలు కర్నూలు నందలి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండు రోజుల పాటు జరుగుతాయని, మొదటి రోజు 12 వ తేదీ ఉదయం 10.గం.ల కు ధర్నా చౌక్ నుంచి భారీ ఊరేగింపు, రాజ్ విహార్, కొండా రెడ్డి బురుజు మీదుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు ఉంటుందని అన్నారు. విద్యా రంగ సమస్యలు జి.ఓ.117,తరగతుల విలీనం,సిపీయస్ రద్దు,పాత పెన్షన్ పునరుద్ధరణ,మొదలయిన వాటి పై చర్చ ఉంటుందని,పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమములో ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఇ.సన్మూర్తి ఎస్టీయూ నాయకులు సి.రమేష్, కె.హమ్మతరెడ్డి,సుధాకర్ గౌడ్, మొహ్మద్ షఫీ, గోవిందు, గోవింద నాయక్ మాదన్న,హుసెనాయ్యా,శ్రీధర్ సురేష్ , మాదన్న ,ధనుంజయ రాముడు, ముదాసిర్ ,శివ నాగిరెడ్డి, శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు ఎమ్మెల్యే సీటు కురువలకే కేటాయించాలి

విశాలాంధ్ర - దేవనకొండ : ఆలూరులో జరిగిన మహా సింహగర్జన ఐక్య సంఘాల వేదికలో పార్టీలకు అతీతంగా ఐక్యతతో కురువల సత్తాచాటి, ఎస్సీ ధ్రువపత్రం సాధించుకుందామని బళ్లారి మాజీ ఉప మేయర్ శశికళ కృష్ణమోహన్, కమిటీ సభ్యులు అన్నారు.ఈ మధ్యకాలంలో ఆలూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కురువ మహా సింహగర్జన నిర్వహించారు.ఈ సభకు 20వేల నుంచి 30వేల పైచిలుకు వరకు కురువ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కానీ బుధవారం వచ్చిన పత్రికల్లో 20 వేల నుంచి 30 వేలకు బదులు 2 వేల నుండి 3 వేల వరకు ఈ సభకు వచ్చారని అనే వార్తలు రావడం ఇది అవాస్తవమని కురువ సంఘ ఐక్యవేదిక పెద్దలు పాత్రికేయులకు తెలిపారు. అనంతరం ఈ సభను విజయవంతం చేసిన కురువ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కురువ సామాజిక వర్గం నుంచి కొందరు ప్రముఖ వ్యక్తులు ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో కురువలు 6 లక్షల నుంచి 7 లక్షల వరకు జనాభా ఉన్నా అధికారిక లెక్కల్లో మాత్రం 2 లక్షలు నుంచి 3 లక్షల వరకు మాత్రమే ఉన్నారని తెలియజేస్తున్నారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత కురువలకు చిన్న చిన్న పదవులు ఇచ్చి రాజకీయంగా అణిచివేస్తున్నారని వారు పేర్కొన్నారు. కర్నాట కలో కురువలు ఎంతో అభివృద్ధి చెందారని మాజీ ఉప మేయర్ శశికళ కృష్ణమోహన్ తెలిపారు. ఇక్కడ ఐక్యత లేకపోవడంతో వెనుకపడిపోతున్నామన్నారు. కుల ధ్రువపత్రాల కోసం కలిసికట్టుగా పోరాడుదామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు రాజకీయాల్లో కురువలకు సముచిత స్థానం కల్పించాలని, డిమాండు చేశారు.

కోర్టు పరిధిలోని అక్రమ కట్టడాలను తొలగించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : కోర్టు పరిధిలో ఉన్నందువలన అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను తొలగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొల్లల దొడ్డి గ్రామంలో తహసిల్దార్ శేష పణి, డిఎల్పి ఓ ,ఈఓ ఆర్ డి సందీప్ తో కలసి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు గొల్లల దొడ్డి గ్రామంలో అక్రమంగా నిర్మించుకొనుచున్న కట్టడాలను పరిశీలించి అక్రమంగా కట్టుకున్న కట్టడాలను తొలగించుకొనకపోతే మీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అక్రమనదారులను హెచ్చరించారు. గొల్లలదొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 137/2లో అక్రమంగా నిర్మించబడిన దేవాలయం మరియు గృహాలు తొలగించాలని ఇది హైకోర్టు పరిధిలో ఉన్నందువల్ల అక్రమంగా నిర్మించుకోవడం జరిగిందని ఎన్నిసార్లు మీకు నోటీసులు ఇచ్చిన మీరు బేకాతర్ చేయడం జరుగుతుందని కావున మీరు అక్రమంగా కట్టిన కట్టడాలను కచ్చితంగా తొలగించుకోవాలని లేదంటే ప్రభుత్వం వాటిని తొలగించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి వెంట మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ పరీక్ష కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - హాస్పిటల్: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ పరీక్ష కేంద్రాన్ని మరియు ఓపి విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో హాస్పిటల్లో ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్1 విభాగంలో 45 పడకల విభాగాన్ని సిద్ధం చేశామని మరియు వెంటిలేటర్స్ ఆక్సిజన్ ఫోర్స్ అందుబాటులో ఉంచామని తెలిపారు. పీడియాట్రిక్ , మెడికల్ విభాగం, ఎఫ్ఎంసి కోవిడ్ జె ఎన్ 1 విభాగాలలో ఆర్టిపిసిఆర్ టెస్టులను అందుబాటులోకి తెచ్చామని ,కోవిడ్ పాజిటివ్ వచ్చిన వారికి హోం ఐసొలేషన్ మరియు క్రిటికల్ కేసులు అడ్మిట్ చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 28,డిసెంబర్ 2023

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం 27/2023 ను తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు ర్యాలీ చేపట్టి, నాలుగు స్తంభాల మండపం దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చిన్న, సన్న కారు రైతులకు ప్రమాదకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల స్థానిక సివిల్ కోర్టు పరిధి లో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో కూడా ఈ చట్టాన్ని అమలు చేయలేదని, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఈ చట్టాన్ని అమలు చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ చట్టం అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం దాసోహంగా మారి న్యాయవాదుల కు, చిన్న, సన్న కారు రైతుల కు తీరని నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రంగస్వామి, న్యాయవాదులు దామోదర చారి, మహేష్, రవికుమార్, పంపా పతి, నాగేష్, మల్లికార్జున, బాలభాష,రవి ప్రకాష్, సోమప్ప, నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి,శ్రీకాంత్,సుధాకృష్ణ ,వాసు దేవ నాయుడు, మధు,లక్ష్మన్న,హరి తదితరులు పాల్గొన్నారు.

నంది బాలోత్సవాలు ప్రారంభం

హాజరు కానున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు

విశాలాంధ్ర - నంద్యాల : నంది బాలోత్సవ ప్రథమ పిల్లల పండుగ నేటి నుండి రెండు రోజులపాటు అట్టహసంగా ప్రారంభం కానున్నాయి.నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో రెండురోజుల పాటు జరిగే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాల్లో నంది బాలోత్సవం లోగోను నిర్వాహకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమరావతి బాలోత్సవం విజ యవాడ కన్వీనర్ రామరాజు,నంది బాలోత్సవం గౌరవ సలహాదారు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి నగేష్‌లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మొదటిసారిగా ప్రభుత్వ, ప్రైవేటు మిషనరీ కార్పొరేట్ స్కూలు విద్యార్థిని విద్యార్థులందరూ కొత్తగా జరుపుకునే పిల్లల పండగ నంది బాలోత్సవం డిసెంబర్ 28,29 తేదీలలో మున్సిపల్ టౌన్ హాల్ నందు జరుగుతుందన్నారు. ఈ పిల్లల పండుగలో జూనియర్స్ సబ్ జూనియర్స్ సీనియర్స్ విభాగాలు గా 15, అకాడమీ 7 సాంస్కృతిక అంశాలలో 38 పోటీలు జరుగనున్నాయన్నారు. ఈ పోటీలలో సుమారు 50 విద్యాసంస్థల నుండి 2500 మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. టౌన్ హాల్ లోని 3 సంస్కృతిక వేదికలు, 3 అకాడమిక్ వేదికలు మొత్తం ఒకేసారి 6 వేదికలపై పోటీలు జరుగుతాయన్నారు. రెండు రోజులపాటు పిల్లల పండగలో పాల్గొంటున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నిర్వహణ కమిటీ భోజన ఏర్పాట్లు చేస్తున్నదని, పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటు ప్రతి స్కూల్‌కి ఒక జ్ఞాపిక అందిస్తున్నట్లు తెలిపా రు.మొదటి రోజు ముఖ్య అతిథులుగా ఎంపీ పోచా బ్రహ్మానం దరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, చైర్మన్ షేక్ మాబున్నిసా, నంది గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత్రి సుజల, డిఆర్ఓ పుల్లయ్య శిల్పా సహకర్ చైర్మన్ శిల్పా నాగినిరెడ్డి, రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి పాల్గొంటారని, రెండవ రోజు డిసెంబర్ 29న మాజీ మంత్రి ఎన్ఎండి ఫారుక్, ఆర్జిఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శివరామ్,డిఇఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ తోనే

విశాలాంధ్ర - బనగానపల్లి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం తెలుగుదేశం పార్టీతో సాధ్యమని అందుగ్గాను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని జిల్లెల్ల, తిమ్మాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమ నిర్వహించారు. గ్రామానికీ చేరుకోగానే అల్లె శంకర్ రెడ్డి, కాట్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని ప్రజా వేదిక వద్ద టిడిపి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. 2024 సంవత్సరం ఎన్నికల్లో బనగానపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఆర్బిసి చైర్మన్ కాట్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కాత్రేటి వెంకటసుబ్బారెడ్డి,రామాంజనేయులు,గోవర్ధన్ రెడ్డి ,మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, మహేష్, పిపి మురళీమోహన్ రెడ్డి, గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్జీఎం అధ్యాపకులకు డాక్టరేట్లు

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ సమీపంలో గల ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు గౌరవ డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు పి.కౌసర్ భాష, ఏకే గోపికృష్ణ లకు జేఎన్టీయూ అనంతపురం డాక్టరేట్ ప్రకటించిందన్నారు. సోషల్ మీడియా ఏ పొటెన్షియల్ ప్లాట్ ఫామ్ ఫర్ ఈ ఎల్ టీ అండ్ ఈ ఎల్ ఎల్ అమాంగ్ ద ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఆఫ్ రాయలసీమ రీజియన్- ఏ స్టడీ అనే అంశానికి గాను కౌసర్ భాషకు, ఎక్స్ ప్లోరింగ్ సాఫ్ట్ స్కిల్స్ టు ఎన్‌హాన్స్ ఎంప్లాయిబిలిటీ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ సెలెక్టెడ్ ఇంజనీరింగ్ కాలేజస్ ఇన్ రాయలసీమ- ఏ ప్రాగ్మటిక్ స్టడీ అనే అంశానికి గాను గోపికృష్ణకు డాక్టరేట్ లభించిందన్నారు. ఆర్జియం అధ్యాపకురాలు డాక్టర్ వై.సునీత, జేఎన్టీయూఏ అధ్యాపకురలు డాక్టర్ వి.బి. చిత్ర, తిరుపతి వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ కే. సునీత రెడ్డి పర్యవేక్షణలో అధ్యయనాలు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ఎండి శివరాం, ప్రిన్సిపల్, డైరెక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ వై సునీత అభినందించారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ ఇంచార్జ్ ఫయాజ్ కు సత్కారం

విశాలంధ్ర - నంద్యాల : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ ఎన్ఎండి ఫయాజ్ కు ఆత్మకూరు స్వర్ణ కారుల సంఘ నాయకులు సత్కారం చేశారు. ముస్లిం స్వర్ణకార సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం స్వర్ణకార సంఘం ఎన్నికల కన్వీనర్ గా రాష్ట్రంలోని 17 చోట్ల ఎలక్షన్ జరపడమే కాకుండా బీదవారికి దుప్పట్లు పంచడం, అన్నదాన కార్యక్రమం చేయడం, అవసరమున్న వారికి బ్లడ్ ఇయ్యడం మరెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేసి మంచి పేరు సాధిస్తూ ఈరోజు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఇన్చార్జిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరంగా ఉందని, ఇలానే మరెన్నో పదవులు పొందాలని ఆ దేవున్ని కోరుకుంటూ ఎన్ఎండి ఫయాజ్ ను ఆత్మకూరు పట్టణ స్వర్ణకార సంఘం తరుపున ఘనంగా సత్కరించారు.

ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రీమియర్ లీగ్

విశాలాంధ్ర - నంద్యాల : ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని మండలాలలో కార్తిక్ ప్రీమియర్ లీగ్ పోటీలను జనవరి నెల 6వ తేది నుండి ప్రారంభించడం జరుగుతుందని శ్రీశైలం నియోజక వర్గం ఎస్సార్సీపీ యువనేత శిల్పా కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పద్మావతినగర్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పోటీల వివరాలను వెల్లడించారు. అనంతరం క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు టీంల వారిగా క్రికెట్ కిట్లను శిల్పా కార్తీక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శిల్పాకార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా రాష్ట్రంలో ఒక పండుగలాగా జరుగుతున్నదని, ముఖ్యమంత్రి యుపకుల్లో క్రీడాసూర్తిని నింపేందుకు, వారిలోదాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాపోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఆడుదాం పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పోటీలలో విజేతలకు నగదు బహుమతులు,ట్రోఫీలను అందజేస్తామన్నారు. క్రికెట్ తప్ప మిగతా పోటీలలో స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీయల్ డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, మహానంది దేవస్థాన చైర్మన్ మహేశ్వరరెడ్డి, బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,బండి ఆత్మకూరు,మహానంది వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా ఆరోగ్య, వైద్య శాఖ పరిపాలన అధికారి చంద్రశేఖర్, డిపిఎంఓ ప్రసాద్‌లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం 11వ వార్డులో జరుగుతున్న కుష్టు వ్యాధి గుర్తింపు సర్వేను పరిశీలించారు.ఆయన వెంట వైద్యాధికారి ఇమ్రాన్,హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

మెగాస్టార్ చిరంజీవి సూపర్ హిట్ యాక్షన్ డ్రామా ఇంద్ర

విశాలాంధ్ర - కర్నూల్ : తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల ఛానల్జీ సినిమాలు. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ సినిమాలు మెగా బ్లాక్బస్టర్ మూవీ 'ఇంద్ర'తో ఈ ఏడాదిని ఘనంగా ముగించేందుకు సిద్ధమైంది. ఇంద్ర సినిమా విడుదలైఘనవిజయం సాధించి రెండు దశాబ్దాలు పూర్తయింది. మెగాస్టార్ చిరంజీవి, సోనాలీ బింద్రేజంటగా నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ ఇంద్ర, డిసెంబర్ 30న సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో ఎనిమిదేళ్ల తర్వాత మరోసారి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు జీ సినిమాలు వేదికగా ఇంద్ర సినిమా ప్రసారం కానుంది.వైజయంతీ మూవీస్సమర్పణలో బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ప్యాక్ట్ చిత్రం ఇంద్ర. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి మెగాస్టార్ చిరంజీవి, సోనాలి బింద్రే నటించిన ఈ సినిమా విజయాన్ని అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.

రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహల్లిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారాయణస్వామి సహకారంతో మండల పరిషత్ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు తో సిసి రోడ్డు పనుల నిర్మాణం జరిగిందని వైకాపా సీనియర్ నాయకుడు తంబాకు ఈసా అన్నారు.గజ్జహల్లిలో బుధవారం సిసి రోడ్డు పనుల నిర్మాణానికి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో ఎంపీటీసీలు మల్లికార్జున ,ఉరుకుందప్ప, శివన్న ,వైకాపా నాయకులు హనుమప్ప,కెంచప్ప, మల్లయ్య ,వాలంటరీ నూర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం 2024 జనవరి 5వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని బుధవారం పెద్దకడబూరులోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు తహసీల్దార్ వీరేంద్ర గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం నాయకులు భీమన్న, నర్సింహులు, హైమావతి మాట్లాడుతూ గ్రామసేవకులు చాలీచాలని వేతనాలతో గ్రామస్థాయిలో రాత్రనక పగలనక పని చేస్తున్నారని గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డ్రోన్ ల పనితీరుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - సి.బెళగల్ : రైతులకు డ్రోన్ ఎలా వినియోగించుకోవాలి అనే పని తీరుపై మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని భూరాన్ దొడ్డి, మరియు బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్థాపించిన వికసిత్ భారత సంకల్పయాత్ర ద్వారా వ్యవసాయ శాఖ నందు వివిధ కార్యక్రమాలు అమలు అవుతున్నందున ఆ కార్యక్రమాలను గురించి వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి (పీఎం కిసాన్) మరియు డ్రోన్ ల గురించి వాటి ఆవశ్యకత గురించి మండల వ్యవసాయ అధికారి క్షుణ్ణంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తో పాటు ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదులో జాగ్రత్తలు వహించాలి

విశాలాంధ్ర - కల్లూరు : ఖరీఫ్ లో రైతులు వేసిన పంటలను నమోదు చేయడంలో తగు జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని కె.మార్కాపురం, పెద్దపాడు గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను ఏవో ఆకస్మికతనికి చూసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదులో పొరపాటు దొర్లకొండ చూసి అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నష్టపరిహారం బీమా సొమ్ము తదితర వాటిని అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా చూడాలన్నారు. బ్యాంకు ఖాతా నెంబర్ ,ఆధార్, పాస్ బుక్ జిరాక్స్ లలో ఉన్న వాటిని పొరపాట్లు దొరలకుండా నిక్కచ్చిగా పంట నమోదు చేయాలని ఆదేశించారు. సకాలంలో కార్యాలయాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని ఏదైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు సకాలంలో ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఈ ఓ రహేల్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులనే ప్రభుత్వమే రెగ్యులర్ చేయాలని జెసి ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, జేఏసీ కార్యదర్శి సాయి బేస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో 8వ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని సమర్పించారు.మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఆందోళనలో ముక్కన్నా,మల్లయ్య,మన్సూర్, బాబర్, లింగన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలను దొంగలించిన ముద్దాయిలు అరెస్ట్

విశాలాంధ్ర - వెల్దుర్తి : వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగలించబడిన ముద్దాయిలను బుధవారం మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె, అల్లుగుండు గ్రామాల మధ్య 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన గల శివాలయం వద్ద ఇద్దరు ముద్దాయిలు ఉన్నారన్న సమాచారం మేరకు వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖ రెడ్డి, తన సిబ్బందితో కలిసి దాడులు చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్యాపిలి మండలం,మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణం, తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా, సంజీవనగర్ కు చెందిన అనీల్ అనే ఇద్దరి ముద్దాయిల నుండి వెల్దుర్తి, ఆళ్ళగడ్డ మండలాల తోపాటు అనంత పురం జిల్లా విడపనకల్ పోలీసు స్టేషన్ల పరిధిలో చోరీ చేసిన ఏపి21బిక్యూ2586, ఏపిం2ఏసి1991,ఏపి21బిహెచ్ 3228 నెంబర్లు గల ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం వారిని రిమాండ్ నిమిత్తం డోన్ కోర్టుకు హాజరు పరచినట్లు ఎస్సై తెలిపారు.

వినూత్నంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల నిరసన

విశాలాంధ్ర - వెల్దుర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని, వేతనం పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపి అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు చేపడుతున్న నిరసన సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, యూనియన్ నాయకులు చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అంటూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి మారప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్వ లీలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ నాయకురాలు ఈదమ్మ, వెల్దుర్తి, క్రిష్ణగిరి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు నాయకురాలు చాందినీ, సుజాత, సాలమ్మ, విజయలక్ష్మి, జయలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం మండల పరిధిలోని చెట్నేహల్లి గ్రామానికి చెందిన వడ్ల వీరాజినేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి వైఎస్సార్ బీమా పథకం నమోదు కావడంతో లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి చేతుల మీదుగా తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. మిగతా నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిని, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపీటీసీ సభ్యుడు రామాంజనేయులు, నాయకులు వెంకటేష్, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

అక్రమంగా పట్టుబడిన నాటు సారా,కర్ణాటక మద్యం ధ్వంసం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : సబ్ పోలీసులు పటిష్టమైన విధులు నిర్వహిస్తుండగా అక్రమ రవాణాలో నాటు సారా,కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తూ కట్టుబడడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశానుసారం,జిల్లా ఏఈఎస్ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సిఐ హరికృష్ణ సమక్షంలో బుధవారం మండలంలోని కడి తోట గ్రామ సమీపంలోని ఓల్డ్ బ్రిడ్జి దగ్గర రహదారిపై రోలర్ సహాయంతో ధ్వంసం చేసి నిప్పు పెట్టడం జరిగింది. 20 కేసుల్లో 158 లీటర్ల నాటు సారా,91 కేసుల్లో 24404 కర్ణాటక అక్రమ టెట్రా ప్యాకెట్లు (90 ఎమ్మెల్ 24055ం180 ఎమ్మెల్ 343)లతో పాటు 6బీర్ బాటిల్స్ ధ్వంసం చేసి మట్టిపాలు చేశారు. ఈ సందర్భంగా సబ్ సిఐ హరికృష్ణ మాట్లాడుతూ సెబ్ సిబ్బంది రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా అక్రమ రవాణాను ఎప్పటికప్పుడు అడ్డుకోవడంలో చేసిన కృషికి అక్రమ కర్ణాటక మద్యం,నాటుసారా పట్టుబడిందని సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకమీదట ఎవరైనా అక్రమంగా రవాణా చేపడుతున్నట్లు సమాచారం తెలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సమాచారం అందజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అక్రమ మద్యం నాటు సారా నియంత్రణ చేపట్టేందుకు ప్రజల సహకారం కూడా ఎంతగానో అవసరమని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర - కోడుమూరు : మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు హమాలి కార్మికులు,ప్రజలకు సూచిం చారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు అధ్వర్యాన సమాజం పట్ల హమాలీ కార్మికుల బాధ్యత, మద్యం, ధూమపానం వంటి తదితర దురలవాట్లపై హమాలీ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎపి శ్రీనివాసులు మాట్లాడుతూ హమాలీ కార్మికులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు.వృత్తిలో భాగంగా హమాలీలుగా మీరంతా నిత్యం ప్రజల మధ్యనే ఉంటారని,మీరు క్రమశిక్షణతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కోరారు.మద్యం,ధూమపానం వంటి అలవాట్లకు లోనై ఆరోగ్యప రంగా ఇబ్బందులు పడొద్దని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహ నాలు నడపరాదని,పంటపొలాలు,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరా దని చెప్పారు.ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి ముగ్గురు ప్రయాణం చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మద్దూరు చిన్నరాముడు,హమాలి సంఘం అధ్యక్షులు బజారి, ఉపాధ్యక్షులు సుంకన్న,ఏడుకొండలు,సీనియర్ హమాలిమద్దిలేటి పాల్గొన్నారు.

గృహాల విలువలు అంచనా

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : నంద్యాల - జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో గృహాలు, స్థలాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు సంబంధించి అంచనాలను జాతీయ రహదారి శాఖ అధికారులు బుధవారం చేపట్టారు. డి ఈ సుధాకర్, ఏఈ శ్రీహరిలు 167 కే జాతీయ రహదారి విస్తరణలో గృహాలు కొన్ని తొలగించవలసి ఉండగా వాటి విలువలను కొలతలు వేసి అంచనాలను ప్రభుత్వానికి నివేదించేందుకు సిద్ధం చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, న్యాయవాది ఆరికట్ల మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలి కార్మికులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో మార్కెట్ ఆవరణంలో తాలూకా స్థాయి సివిల్ సప్లై కార్మికులతో ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొని, ఇక్కడి నుండి దిగుమతి ఎగుమతి అవుతున్న ప్రభుత్వం ద్వారా అందుతున్న నిత్యవసర సరుకులు పరిశీలించారు. తాలూకా స్థాయి గోడంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న హమాలి కార్మికుల వేతనాలు, జీవన పరిస్థితుల గురించి వారి ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగింది.శిల్ప కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వృత్తిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవడం, హమాలీలు శారీరకంగా చాలా శ్రమ పడుతుంటారని మీ ఆరోగ్యం కూడా కాపాడుకోవడం చాలా అవసరమని వారికి సూచించడం జరిగింది.కార్మిక వర్గానికి ఏదైనా సమస్య ఉంటే మా శిల్ప కుటుంబం మీకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

చల్లా శ్రీలక్ష్మి కలిసిన కాలింగ్ రాముడు

విశాలాంధ్ర - అవుకు : అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాలింగ్ రాముడు చల్లా కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వర్గీయ శాసన మండల సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి, స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా భగీరథ్ రెడ్డిలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

హెూరా హెూరీగా అంతర్జాతీయ మహిళా కబడి పోటీలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అంతర్జాతీయ మహిళా కబడ్డీ పోటీలు బుధవారం ఫైనల్‌కు చేరుకోవడంతో హెూరాహెూరీగా నువ్వా నేనా అనే రీతిలో కేరింతల మధ్య ప్రజల చూపులను చాటుకోవడం జరిగింది. రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నటు వంటి మహిళా కబడ్డీ పోటీలను మొదటిరోజు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మ తో కలిసి ప్రారంభించారు. ముగింపు సందర్భంగా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఎక్కల దేవి ఐజయ్య హాజరై పోటీలను తిలకించారు.ఇరువురిని సిఎస్ఐ సంఘ పెద్దలు సర్పంచ్ సుశీలమ్మ ఘనంగా సత్కరించారు.ఈ అంతర్జాతీయ మహిళా కబడ్డీ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 20 టీములు రావడం జరిగిందని అయితే వివిధ రాష్ట్రాల మహిళ కబడ్డీ క్రీడా టీమ్ లు పోటా పోటీగా తలపడగా ఫైనల్ కు కేరళ, తమిళనాడు తలపడే అవకాశం ఉందని సంఘ పెద్దలు తెలిపారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు టీడీపీ నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి పిలుపు మేరకు గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ నాయకులు జయసూర్య, నాగ ముని, గ్రామంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు మహానాడు ప్రజా వేదిక లో ప్రకటించిన మహిళలకి భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను గ్రామప్రజలకు వివరించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందికొట్కూరు మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్, తదితరులు పాల్గొన్నారు.

కిట్లను పంపిణీ చేస్తున్న శిల్ప కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రిజిస్ట్రేషన్లు ప్రారంభించిన మొదటి రోజు నుంచి వైఎస్ఆర్సిపి కార్యాలయానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఫోన్ కాల్స్ రావడం, వారి టీమ్ లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం తమ తమ జట్టులతో వైస్సార్సీపీ పార్టీ ఆఫీసుకు వచ్చిన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్ శిల్ప చక్రపాణి రెడ్డి తనయుడు శిల్పా కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు సంయుక్త ప్రకటన చేస్తూ క్రీడాకారులకు ప్రోత్సహించడం కోసమే, గ్రామస్థాయిలో గల క్రీడాకారుల నుంచి నైపుణ్యాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి పాటుపడెల తమ కార్యచరణ ఎల్లప్పుడూ వుంటుందన్నారు. గతంలో తాము రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఆతిథ్యమిస్తూ తమ సొంత ఖర్చులను క్రీడాకారుల కోసం వెచ్చించామని గుర్తు చేశారు. తమ వద్దకు వచ్చిన ఏ క్రీడాకారుడికైనా తమ వంతుగా సహాయ సహకారాలు చేస్తూ వారికి ప్రోత్సహించడంలో ముందుంటున్నామని తెలిపారు. మొదటి బహుమతి రూ. లక్ష ట్రోఫీ, రెండవ బహుమతిగా రూ.50వేలు ం ట్రోఫీ, మూడవ బహుమతిగా రూ.20వేలు ం ట్రోఫీ,నాలుగవ బహుమతిగారూ.10వేలు ం ట్రోఫీ నిర్ణయించారు. రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ జనవరి 2 వ తేది 2024 వరకు ఉండగా పోటీలు ప్రారంభమయ్యే తేదీ జనవరి 6వ తేదీ 2024, ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదన్నారు.